

P.V.Dott, presents
KRIS[redacted]A
LEELA
IN TELUGU
వి. గగ్గయ్య
రాజేశ్వరరావు
పి. సుబ్బారావు
రామతిలకం
శ్రీరంజని
కృష్ణలీలలు
తెలుగుటాకీ

## టి. సి. యస్. గోల్డెక్స మెటల్ జ్యూయలరి మార్టువారి

## వివిధరకముల

ఆభరణములు, లోకప్రశస్తమైనవి.

వివిధ రకములలో సౌందర్య పోషణ ప్రయత్నమే మా ఆశయము.

ఉంగరము 1-కి
రూ. 2-0-0

గాజులు పెద్దసైజు
జత 1-కి 3-0-0

గాజులు మీడియం
సైజు జత 1-కి 2-8-0

గాజులు బేబిసైజు
జత 1-కి 2-0-0

చైను పెద్దసైజు
పేట 1-కి 7-0-0

చైను బేబిసైజు
పేట 1-కి 5-0-0

వంకీ వడ్డాణము పెద్ద
సైజు 1-కి 20-0-0

వంకీ బేబిసైజు
1-కి రూ. 15-0-0

కుండీలు 1-కి 0-5-0

పట్టు చేతికుండీలు
సెట్టు 1-కి 2-0-0

గజ్జలుకట్టిన వంకీ 1-కి
రూ. 15-0-0

సాదావంకీ గజ్జలు
లేనిది 1-కి 7-8-0




వి. పి. ఖర్చులు ప్రత్యేకము. ప్రత్యేకము స్త్రీలకొరకు స్థాపింపబడినది.

మాచే తయారుచేయబడెడు మెటల్ బంగారు ఆభరణములు మా సోదరీమణులకు సంతృప్తి కలుగజేయునని నిశ్చయముగా చెప్పగలము. ఒకసారి మీ దృష్టిని మా నగలపై ప్రసరింపజేసినచో మీ సౌందర్యాభిలాషలమగు మా ప్రయత్నము మీకు తెలియగలదు.

క్యాటలాగు ఉచితము, నేడే వ్రాయుడు.

## టి. సి. నాగలింగప్ప అండు కంపెని.,

281, వాల్‌టాక్సు రోడ్డు, పోస్టుబాక్సు నెం. 516, పార్కుటవున్ పోస్టు, మదరాసు.

ఏజెంట్లు:—పటేల్ స్టోర్సు, మున్సిపల్ హైస్కూల్ రోడ్డు, బెజవాడ.

# వేలు పిక్చెర్సు వారి

# శ్రీ కృష్ణ లీలలు.

## ( తెలుగు టాకి )

---

ముఖ్య పాత్రధారులు

| | |
|---|---|
| శ్రీ కృష్ణుడు | మాస్టర్ రాజేశ్వరరావు |
| కంసుడు | వేమూరి గగ్గయ్య |
| అక్రూరుడు | పారుపల్లి సత్యనారాయణ |
| వసుదేవుడు | పారుపల్లి సుబ్బారావు |
| ఉగ్రసేనుడు | గోవిందరాజుల, వెంకట్రామయ్య |
| బలరాముడు | మాస్టర్ అవధాని |
| దేవకి | శ్రీమతి శ్రీరంజని |
| యశోద | ,, రామతిలకం |
| రాధ | ,, లక్ష్మీరాజ్యం |

తదితరప్రసిద్ధ నట నటీమణులు

శ్రీ

# కథాసంగ్రహం

కంసాది దుష్టరాక్షసు లొనర్చు ఘోరహింసలు సహింపలేక భూదేవి, ఇంద్రాది దేవతలు చింతింపుచుండ, బ్రహ్మ శ్రీ మహావిష్ణువును ప్రార్థింప ప్రేరేపించుట. వైకుంఠమున లక్ష్మీదేవితో సుఖాసీనుడై యున్న శ్రీ మహావిష్ణువు వీరి దీనాలాపములు విని గరుడవాహనారూఢుడై యేతెంచి సంగతి గ్రహించి తాను దేవకీగర్భమున శ్రీ కృష్ణుడనై జన్మించి యిక్కట్టులు బాపెదనని చెప్పి అంతర్హితు డగుట.

మధురానగరమున నూతన వధూవరులగు దేవకీ వసుదేవులను ఉగ్రసేనుడు ఆశీర్వదించి స్వగృహము జేర ప్రయాణోన్ముఖుల గావించుట. కన్నుమిన్ను గానక కంసుడు మదోన్మాదమున రథము నడపుచు వధూవరుల దోడ్కొని పోవుచుండ మధ్యేమార్గమున ఆకాశవాణి గర్వోన్నతుడగు కంసు నుద్దేశించి "ఈ దేవకి అష్టమ గర్భమున జనించు శిశువు నిన్ను బరిమార్చు"నని పలుక కంసు డుగ్రుడై దేవకిని సంహరింపబోవ వసుదేవుడు వారించి దేవకికి జనించు బిడ్డలనందరిని కంసున కొప్పగించు నట్లు ఒడంబడుట. కంసుడు దేవకీ వసుదేవులను కారాగారబద్ధుల గావించుట.

కంసుని దుష్కృత్యములకు భయపడి ప్రజలందరూ ఉగ్రసేనుని దర్బారులో కంసునిపై నేరములు జెప్ప ఉగ్రసేనుడు కంసుని శిక్షించెదనని జెప్పుచుండ ఈ వార్తను కంసుని సేవకు డొకడు విని కంసుని కెరింగింపబోవుట.

దేవకీగర్భసంభూతు డెటుల బరిమార్చునో జూచెదనని రోషకషాయితనేత్రుడై శయ్యామందిరమున కంసు డేకాంతముగ నాలోచించుచున్నతఱి సేవకుడరుదెంచి దర్బారులోని వార్త జెప్ప, కంసుడు మండిపడి సపరివారముగ బయలుదేరి, ఆకస్మికముగ దర్బారులోనున్న తండ్రిని బంధింపజేసి చెరశాలకు బంపి, తాను సింహాసనాసీనుడగుట. కారాగృహముననున్న దేవకికి ఒకశిశువు జన్మింప కంసుడేతెంచి ఆ బిడ్డను సంహరించుట.

నిర్బంధముననున్న ఉగ్రసేనుడు తన దురవస్థకు పరితాపబడుట.

అష్టమగర్భము ధరించిన దేవకి ప్రసవవేదనబడుచుండ వసుదేవుడు సమీపించి శ్రీ మహావిష్ణువును ప్రార్థింప ప్రోత్సహించి, ప్రార్థించుచుండ, శ్రీ మహావిష్ణువు ప్రత్యక్షమై "నేను మీగర్భమున జనింతును. యోగమాయ నందునింట బెరుగుచున్నది. ఆబిడ్డ మీకు శరణ్యమగు"నని చెప్పి అంతర్ధానమగుట. శ్రీ కృష్ణుడు జన్మించుట.

శ్రీ కృష్ణు నెత్తుకొని వసుదేవు డర్ధరాత్రి యమునానదిని నిష్క్రమించి నందుని గుర్తించి శ్రీ కృష్ణు నాతనికిచ్చి యాతనికడ నున్న యోగమాయను తీసుకొని కారాగృహము జేరుట.



కంసునిలో నీచగ్రహములు ప్రవేశించి యతనిని కలవర బరచుచున్న సమయమున కారాగారమునుండి సేవకు డరుదెంచి దేవకికి శిశువు జన్మించెనని దెల్ప, కంసుడు సపరివారముగ బోయి ఆ బిడ్డను సంహరింప పై కెగురవైవ ఆ బిడ్డ యోగమాయయై నిన్ను జంపువా డుద్భవించి క్షేమముగ నున్నాడని హెచ్చరించి అదృశ్యమగుట.

వ్రేపల్లెలో యశోదగృహమున శ్రీ కృష్ణుని జన్మదినోత్సవము జేయుచు యశోద, గోపికలు శ్రీ కృష్ణుని వుయ్యెలయందుంచి జోలలు పాడుచుండ కంస ప్రేరితయై పూతన మాయారూపమున ప్రవేశించి స్తన్య మిచ్చెదనను మిషతో శ్రీ కృష్ణు నెత్తుకొని స్తన్య మివ్వబోవ, శ్రీ కృష్ణుడు పూతనను సంహరించుట.

వ్రేపల్లెలో కృష్ణుడు చెలికాండ్రతో గలసి గోపికలిండ్ల ప్రవేశించి అల్లరులు జేయుచుండ ఆ యాగడమునకు గోపికలు కోపించి యశోదతో జెప్ప, యశోద శ్రీ కృష్ణునిపై కోపగించి ఱోటికి గట్ట శ్రీ కృష్ణుడు ఆ ఱోటి నీడ్చుకొనిపోయి వృక్షరూపమున నున్న నలకూబర మణిగ్రీవులను శాప విముక్తుల గావించుట.

శ్రీ కృష్ణుడు గోపాలురతో యాటలాడుచూ మన్ను దినుచున్నట్లు నటింప గోప పుత్రులుచూచి యశోదతో శ్రీ కృష్ణుడు మన్నుదినెనని చెప్ప యశోద శ్రీ కృష్ణుని శిక్షించెదనని భయపెట్ట తినలేదని నోరుదెరచి, యశోదకు సకల చరాచర ప్రపంచమయమగు విశ్వరూప సందర్శన మొసంగుట.

మధురానగరమున కంసుడు దర్బారులో శ్రీ కృష్ణుని సంహరింప చక్రాసుర తృణావర్తులను శ్రీ కృష్ణునికడకు బుత్తెంచుట.

శ్రీ కృష్ణుడు, గోపాలురు ఆలమేపుచుండ కృష్ణుని శక్తి సామర్థ్యములు పరీక్షింప బ్రహ్మ గోవులను, గోపాలురను అంతర్ధానము జేయ కృష్ణుడు గ్రహించి, గోవులను గోపాలురను సృష్టించి బ్రహ్మను పరిభవించుట.

గోపాలురు యింటికి మరలివచ్చుచుండ, కంసుని పంపున వచ్చిన చక్రాసుర తృణావర్తులు శ్రీ కృష్ణుని సంహరింపవచ్చుట. శ్రీ కృష్ణుడు వారల బరిమార్చుట.

యథారీతిని శ్రీ కృష్ణుడు, గోపాలురు ఆవులను తోలుకొనిపోయి పచ్చిక బయళ్ల విడచి ఆకలిచే చల్దులు భుజింప నొకచో జేరి పాలు పెరుగు కావలెనని కృష్ణు నర్థింప మురళీనాదమున వ్రేపల్లెలోని పాలు పెరుగుకుండలకు హెచ్చరిక గావించి వాటిని వారికడకు రప్పింప గోపాలురు తృప్తిగా వాటి నారగించి మంచినీటికై ఇరువురు గోపాలురు దాపుననున్న యమునకు వెళ్లి అచట గోవులను హరించుచున్న కాళీయునిచూచి భయపడివచ్చి కృష్ణునకు జెప్ప, శ్రీకృష్ణుడు పరుగిడిపోయి కాళీయుని చంప యమునలోదుముక గోపాలురు వ్రేపల్లెకు జని యశోదా నందులకు యీ వార్త జెప్ప వారలు భయముచే యమునకడకు వచ్చి రోదనము జేయుచుండ శ్రీ కృష్ణుడు కాళీయునితో పోరాడి యాతని మదమణచి యాతనిభార్యల వేడికోలుపై యాతని క్షమించి, యీ ప్రాంతము వదలిపొమ్మనాజ్ఞాపించి దరికిజేరి తల్లిదండ్రుల గలసుకొని సంతోషముతో వ్రేపల్లె జేరుట.

ఒకనాడు బృందావనమున కృష్ణుడు గోవులను మేపుచు గోపాలురతో నాడుచుండ దాపుననున్న సరస్సులో గోపికలు జలక్రీడ లొనరించుచున్నట్లు తలంపునకు దగిలి అచటికేగి వారల చీరెలు హరింప స్నానానంతరము చీరెలు గానక గోపికలు నలుదిక్కుల పరికించి వృక్షశాఖపై నున్న కృష్ణునిగని చీరెలిమ్మని ప్రార్థింప వారలకు ఆధ్యాత్మిక ప్రేమ మాహాత్మ్యమును విశదీకరించి మానసిక ప్రేమనుండి విముఖుల గావించి వస్త్రము లొసంగుట. శ్రీ కృష్ణుని జ్ఞానబోధచే వాకర్షింపబడ్డ మనస్సులతో గోపికలు శ్రీ కృష్ణుని వెంటదగిలి బృందావనమధ్యమున రాసక్రీడా మహోత్సవము గావించుట.

కంసుడు ధనుర్యాగ మనుమిషచే బలరామకృష్ణుల దోడ్కొనిరమ్మని అక్రూరుని వ్రేపల్లెకు పయనముగావించుట. అక్రూరుడు వ్రేపల్లెకు బయలుదేరుట.

గోవులను గాయుచున్న బలరామకృష్ణులకడకు అక్రూరుడు యేతెంచి వారల దోడ్కొని వ్రేపల్లెకు జని నంద యశోదలకు కంసుని సందేశమెఱింగింప యశోద భయముచే సంతయింప నందుడు భయము లేదనిచెప్పి బలరామకృష్ణుల నాశీర్వదించి అక్రూరునివెంట మధురానగరమునకు పంపుట.

శయ్యాగారమున నున్న కంసు డే దిక్కు పరికించినను కృష్ణులే కన్పించుట. చెంతజేర అదృశ్యమగుట. కంసుడు ఇది యంతయు లీలగా భావించుట.

అక్రూరుడు బలరామ కృష్ణులను దోడ్కొని మధురకు బయలుదేరి మార్గమధ్యమున మాధ్యాహ్నిక స్నానమొనరింప యమున కడకు జని ఆ నీటియందు శ్రీ కృష్ణుని ప్రతిమారూపమును గాంచి భక్తి పారవశ్యమున ధ్యానించి రథముజేరి ప్రయాణమై మధురానగర పరిసరముల సమీపింప బలరామకృష్ణులు రథము డిగి అక్రూరుని పురముజేర నాజ్ఞాపించి దారిలో రజకుని బరిమార్చి, కుబ్జకు శాపవిముక్తి జేసి ఆయుధాగారము ధ్వంస మొనరించి కంసుని దర్బారు జేరుట.

యెప్పటి వృత్తాంత మప్పుడు చారులవలన కంసు డెరుంగుచున్నతఱి బలరామకృష్ణులు దర్బారును ప్రవేశించి కంసునకు నమస్కరింప కంసుడు కినుకజెంది వారల దూషించి బలరామకృష్ణుల బరిమార్ప చాణూర ముష్టికుల నియోగింప బలరామకృష్ణులు వారల సంహారించుట. ఈ దృశ్యమును గని కంసుడు క్రోధోద్రేకములు ముప్పిరిగొన కత్తి ఝళిపించుచు కృష్ణునిపై గవియ కృష్ణుడు లోకకంటకుడగు కంసుని బరిమార్చుట.

బలరామకృష్ణులు చెరశాలలో నున్న దేవకీ వసుదేవులను, ఉగ్రసేనుని బంధవిముక్తుల గావించి న్యాయముగ తనకు సంక్రమించిన మధురరాజ్యమును "త్యాగమే పరమార్థసాధన" మను గీతావాక్యమున కనుగుణముగ భావిసంతతి కాదర్శప్రాయమగు రీతిని ఉగ్రసేనుని కొసంగి పట్టాభిషేక మొనరించుట.

మంగళం

# SYNOPSIS OF SRI KRISHNA LEELA.

Harassed by the evil deeds of Kamsa and his minions Bhudevi, Indra and other Devas offer their prayers to Lord Vishnu at the instigation of Brahma. Mahavishnu appears before them and comforts them that he will be born as the son of Devaki and end their woes.

In Madhura Ugrasena gives a magnificent send off for the newly wedded couple Devaki and Vasudeva. The proud Kamsa becomes the charioteer. On the way Akasavani foretells Kamsa of his death at the hands of the eighth child of Devaki, his sister. Kamsa becomes perturbed and tries to put an end to Devaki's life when Vasudeva intervenes and promises to give away to Kamsa all the children of Devaki soon after their birth. Still unsatisfied, Kamsa imprisons Devaki and Vasudeva.

Terrified by the misdeeds of Kamsa, the citizens come to Ugrasena's durbar and narrate their troubles. The king comforts them stating that he will punish his son. In the meanwhile a servant leaves his durbar for Kamsa's palace to inform him of his father's threat.

In his bed-chamber Kamsa is sitting alone and wondering how the child of Devaki could kill him. Appraised of his father's threat, Kamsa becomes enraged and enters the durbar with his followers, imprisons his father and ascends the throne.

Devaki gives birth to a child in the prison. Kamsa enters and kills the child instantaneously.

Ugrasena laments his pitiable condition in the prison.

Devaki being pregnant for the eighth time is suffering from birth pangs. Vasudeva and Devaki pray to

Mahavishnu who appears and tells them that he is going to be born as their child and that Yogamaya who is going to be their saviour is already born in the house of Nanda. Vishnu then disappears and Lord Krishna is born. With the new-born child Krishna, Vasudeva crosses the river Jumna at the dead of the night. He recognizes Nanda, gives his son to him in exchange for Yogamaya and returns to the prison.

Kamsa is much disturbed in his mind. Evil demons enter into his thoughts. A servant from the prison brings the tiding that Devaki has given birth to a child. Kamsa with his followers goes to the prison, takes the child into his hands and throws it up to kill. The child transforms into Yogamaya and says that One has already been born to kill Kamsa and thus giving a warning disappears.

In Vrepalle celebrations for the birth of Sri Krishna are in progress. Yasoda and some Gopis are singing lullabies when Putana enters in disguise to kill Krishna. She takes Krishna into her hands to give him a suckling when Krishna kills Putana.

Aided by his comrades Krishna causes much alarm among the Gopis by his mischievous deeds. Gopis come to Yasoda and report to her about Krishna's doings whereupon Yasoda ties the boy to a mortar which Krishna drags along and relieves Nalakubara and Manigriva of their curse.

While playing with the Gopas, Krishna pretends to eat sand. Gopas go to Yasoda and complain that her son ate sand. Yasoda threatens Krishna with punishment and asks Krishna to open his mouth when she has Visvarupasandarsan.



In Madhura Kamsa is making preparations to kill Krishna. He sends Chakrasura and Trunavarta to put an end to Krishna's life.

Krishna and Gopas are grazing the cattle. To test Krishna Brahma causes the Gopas and cattle to disappear. Krishna creates new Gopas and cattle and the pride of Brahma is humbled down.

While returning home Krishna encounters with Chakrasura and Trunavarta whom he kills.

Krishna and Gopas gather together on a grassy plain to take their food. The Gopas desire to have cheese, butter and milk. Krishna plays upon his flute when all the pots of Vrepalle full of butter, cheese and milk come to the spot which they empty. In the meanwhile two Gopas go to the Jumna, for water and see the terrific Kaleeya carrying away a calf into the water. They run up to Krishna and narrate what they have seen. Krishna wages a battle royal and humbles down serpent King's pride and pardons him at the request of his wives. Kaleeya is ordered to leave the place at once. Nanda and Yasoda, who have already come to the scene reach Vrepalle with glad hearts.

In Brindavan Krishna is playing with the Gopas. At a distance the cattle are grazing and in a lake near by some Gopis are performing Jalakreeda. Krishna comes near the lake and carries away their clothes. When the Gopis finish their Jalakreeda they find that their clothes have been stolen and at the same time they see Krishna laughing seated high on a branch of a tree near by. They implore Krishna to give back their clothes when Krishna explains the greatness of spiritual

love and makes their minds turn from mundane affections. Krishna then gives away their clothes. Magnetized by the spiritual teachings of Sri Krishna the Gopis follow him to Brindavan where they celebrate Rasakrida.

Kamsa sends Akrura to bring Krishna and Balarama on the pretext of performing Dhanuryaga.

Akrura delivers Kamsa's message to Nanda and Yasoda. Yasoda entertains doubts about the good intentions of Kamsa when Nanda assures her that there is no harm. Yasoda then sends the two boys to Madhura with Akrura.

Kamsa is in his bed-chamber and sees everywhere Krishna and is much perplexed.

On his return journey Akrura sees the image of Krishna in the waters of the Jumna and offers his prayers. When the chariot reaches the suburbs of Madhura, Balarama and Krishna get down while Akrura proceeds to the capital. On their way to Kamsa's court the boys kill the royal washerman, relieve Kubja of her curse and destroy Kamas's store-house of weapons.

Balarama and Krishna enter Kamsa's durbar and pay their homages to Kamsa who abuses them. Goaded by Kamsa, Chanura and Mushtica fight with the boys but are killed. Much enraged at this Kamsa meets Lord Krishna, in a deadly fight. Krishna puts an end to the life of Kamsa, the enemy of the world.

Balarama and Krishna release Devaki, Vasudeva and Ugrasena from the prison and Ugrasena is restored to the throne.

May Lord Krishna bless us all.

OM TATSAT

శ్రీ రస్తు

# శ్రీ కృష్ణ లీలలు

## 1 ప్రార్థన

యమన్—రుద్రతాల్

ప॥ శ్రీవిహార - ఆధార ॥ శ్రీ ॥

అ॥ ఓంకార నిరాకార ప్రకృతిహార చతురా ॥ శ్రీ ॥

చ॥ సచరాచర భూతాధార మణిహార
ధీరోదార విశ్వాకారా విమలవిచార ॥ శ్రీ ॥

2॥ శ్రీదా వినోద శౌరి గిరిధారి మునినుత
గుణయుత సురసన్నుత సకలసుజనరుతహిత ॥ శ్రీ ॥

తైలాగ్

## 2 ఇంద్రాగ్ని యమవరుణులు

సారంగ్—త్రితాల్

ప॥ వందే మాతరం

అ॥ తుమి విద్యా తుమి ధర్మా తుమిహృది తుమిమర్మా
తుం హి ప్రాణశరీరే బాహుతే మాం శక్తి హృదయే
తుమిహాం భక్తితో మారీ ప్రతిమా గడి మందిరే మందిరే ॥ వం ॥

చ॥ త్వంహిదుర్గ దశప్రహరణ ధారిణీం కమలాం కమలదళ విహారిణీం
వాణి విద్యాదాయినీం నమామిత్వాం నమామి కమలాం అమలాం
అతులాం సుజలాం సుఫలాం మాతరం ॥ వం ॥

2 సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం ॥ వం ॥

3 శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం-ఫుల్లకుసుమిత ద్రుమదళశోభినీం
సుహాసినీం సుమధురభాషిణీం - సుఖదాం వరదాం మాతరం ॥ వం ॥

కోరస్

## 3 భూదేవి, యింద్రాగ్ని యమ వరుణులు

భైరవి—దాద్రా

ప॥ చక్రాయుధా లీలానుధా బ్రహ్మాండశోధా ॥ చ ॥
అ॥ దేవాధినాథా మాయామేయనిరోధ ॥ చ ॥
చ॥ రావె దీనబంధూ మహితకృపాసింధూ
సకలభువన సాధులోక మాన్యా శరణ్య ॥ చ ॥
సాకి॥ వేదవనవిహారా - విమలకీర్తిసారా
సాధుజనవిచారా - సకల పాపసుతారా ॥ చ ॥

## 4 కంసుడు

కన్నడ

ఉ॥ నిర్మల మందహాస రుచి నీ ముఖపద్మమునందు దోప యీ
ధర్మవిలాసబంధురుని దండ రథంబుననుండు నిన్ను నో
కూర్మిసహోదరీమణి సుకుంతగతిన్ రథచోదకుండనై
అర్మిలిమీర నీ శ్వశురగృహంబునడించి ముదంబునించెదన్



డైలాగ్

## 5 దేవకీ వసుదేవ ఉగ్రసేనులు

జోన్ పూరి త్రితాల్

ప॥ మిము బాసి చనన్ వలసెను గా హా
సమరసభావముతో ననుగనుడీ ॥ మిము ॥



అ॥ కమనీయంబౌ గార్హస్థ్యమున
విమలతరమొసగన్ వేడుక గాంచుమా ॥ మిము ॥
చ॥ అమృతనిభమై అలరారెడు గా
సుమహితుడగుపతి శుభము లొసంగన్
దయయుంచి ననున్ దనియింపవగున్
సమరసభావముతో ననుగనుడీ ॥ మిము ॥

## 6 ఉగ్రసేనుడు

శంకరాభరణము

ఉ॥ ఆరయ నత్తమామలు మహాత్ములు
నిత్యనిసర్గ సత్క్రియా
ధీరుడు నీ ప్రియుండు వసుదేవుని చేరి
ట యీశ్వరుండు నీ
వో రమణీ స్వధర్మ విమలోజ్వల
మూర్తివి సాధ్వివై సదా
చారమెరింగి మా యుభయ సంతతి
వాసికి వన్నెబెట్టుమా

## 7 కంసుడు

సోహని—త్రితాల్

ప॥ కుటిలాత్మల మరాళి యెందున్
ఎందును గందు మదాంధు ముకుందున్
త్రుటి నడతు - నటమటం - పటుతరగతిన్
నిటలనేత్రు - చటులదీప్తి నడుగ నేసెదన్ ॥ కుటి ॥
అ॥ నా సోదరి సుతుడా నన్ జంపున్
వీసమైన దాక్షిణ్యం బింకన్
మదిని - గుదురు - టాదవచేల నింకన్
కరతరాసి - శిరము నరకివైతున్ ॥ కుటి ॥

## 8 వసుదేవుడు

జంఝూటి

ఉ॥ అన్నవు నీవు చెల్లెలికి అక్కట చీరలు మాడలిచ్చుటో
మన్నన సేయుటో మధుర మంజులభావల నాదరించుటో

మిన్నులబ్రోతలే నిజము మేలని చంపకుమన్న మాని రా
వన్న సహింపుమన్న తగదన్న వధింపకుమన్న వేడెదక్ ॥



9 కంసుడు

అఠాణా—జప్ తాల్

ప॥ ధిక్కారమును సైతునా కుటిలజన ॥ ధి ॥
అ॥ అభిమానహీనుడై - అటునాడు జనకుడే
సభికులారడిపడక్ - సలిపి శిక్షించునే ॥ ధి ॥
చ॥ జగము కంపింపగా - జనము క్షోభింపగా
ఘనశౌర్యమేపారగా - విజృంభింప నా
ధిక్కార - ధిక్కార - ధిక్కారమును సైతునా

10 కంసుడు

కళ్యాణి

సీ॥ క్షాత్రధర్మము రాజ్యకాంక్షగావున జగ
ద్విభుల నిర్జించి బంధింపవలయు
ప్రభుధర్మములకు నిర్వర్తన స్థితిగూర్ప
ప్రజలను సంకటపరుప వలయు



భువనైక పాలనాద్భుత భయంకర భాతి
పాలక వర్గ మపృతిలవేలయు
భోగభాగ్యానురూపాగతి ప్రకృతులు
నృపులంటి సతులు మన్నింపవలయు
గీ॥ నిరత నిర్ఘాతపాత సన్నిహితవృత్తి
భువనచయ మెల్లయును కంసభూపతి యన
ప్రాణచయ మరచేతులబట్టి నిలువ
పాలనము సేయువాడ భూభరము దాల్చి॥

11 వందిమాగధులు

గాడిసారంగ్—దాద్రా

జై జై జై భోజకులాంబుధిచంద్రా
ద్విజనపూజిత పాదా ॥ జై ॥
శ్రీజయరమా వినోదా

12 దేవకి

కాఫి జిల్లా—త్రితాల్

ప॥ శ్రీశా! శ్రీశా శ్రీకరా నాపయిన్ దయలేదా ॥ శ్రీ ॥
అ॥ భీకరంబై శోకసాగరను ॥ శ్రీ ॥
వీకననుముంచేన్ దేవా గావవా కరుణానిధే
చ॥ బ్రతుకుభరంబై యెదవెన్ రావే
పాలితశబరీశౌరీ - వరదాయక నీ కరుదా
యొడవకను మనజాలరాదయా ॥ శ్రీ ॥
యొడవకను మనజాలరా సాధులోకవిహారా

13 ఉగ్రసేనుడు

భైరవి—దాద్రా

ప॥ ఆహా ! మదికేమి సుఖము ॥ ఆహా ॥
గోచరింపదాయే
అ॥ సుతుడెంతో క్రూరుడాయె
దేవకి కగడాయె ॥ ఆహా ॥
శ్రితజనరక్షణశీలుని - కరుణగలుగదాయె

## 14 దేవకి వసుదేవులు

నాదనామక్రియ

శ్లోకము॥ లక్ష్మీకాంతం కమలనయనం
యోగిహృద్ధ్యాన గమ్యం
వందేవిష్ణుం భవభయహరం
సర్వలోకైకనాథం ॥



## 15 వసుదేవుడు

నాదనామక్రియ

గీ॥ ఏమిచూచెదు వీని పూర్ణేందువదన
రాహు ముఖమండలమున చంద్రునివోలె
కొడుకు గన్నారజూచుచు తడసితేని
కంసురోషాగ్ని శలభమ్ము కాగలండు ॥

## 16 దేవకి

కాలింగడా—ఖండజాతి ధృవ

ప॥ సుకుమారుని కుమారుని
విడనాడి పరితాపమును మదినెటుల భరింతు ॥ సు ॥
చ॥ కడుపు పగిలెడు గర్భశోకమున కడు
తడబడుచు హా ధృతి గలిగియుందమన ॥ సు ॥



## 17 దేవకి వసుదేవులు

దేవగాంధారి—ఆది

జో జో శ్యామలబాలా
జో జో శ్యామలబాలా॥

## 18 దేవకి

హంసానంది

ఉ॥ అన్న శమింపుమన్న తగదల్లుడు
గాఁ డిది మేనకోడలా
మన్నన సేయుమన్న విను
మానినిజంపుట రాచపాడిగా
దన్న సుకీర్తివై మనగదన్న మ
హాత్ములు పోవు త్రోవబో
వన్న భవత్సహోదరి గదన్న
నినున్ శరణంబు వేడెదన్ ॥

## 19 యశోద

సూరట్—త్రితాల్

ప॥ జో జో జో కోమలశ్యామల గోకులబాలా ॥ జో ॥
అ॥ జో జో జో సురుచిర నీరజలోచన శీలా ॥ జో ॥
చ॥ మృదులకపోల గుణగణజాలా
మంజులఫాలా - మనసిజ లీలా
తనురుచిమాలా - దినమణి మూలా
సుఖముగ మనెదవు శ్రీశుని లీలా ॥ జో ॥

## 20 గొల్లముసలి - కోడలు డైలాగు

శ్రీరంజని—ఆదితాళము

ప॥ నీ జిమ్మడ నీ కడుపు మాడ
వాజముండ ఇలు వల్లకాడయ్యె ॥ నీ ॥
అ॥ ఊరక నను తిట్టిపోయ నేలా
ఉట్లన్ని ఉత్తవి సేయనేల

చ॥ కారులు ప్రేలకు నేనే మెరుగను
గడుసుముండ గంద్ర గంగానమ్మ ॥ ॥ నీ ॥

## 21 యశోద

మాల్ కౌస్—త్రితాల్

ప॥ కనలేదు నీవు - వినలేదు నీవు
వనితలనటుగను వేన వేలు

అ॥ తనయుని దుండగములు సైపలేను
వనముల జేరగవలసెను మాకున్
అనుచు కనలుచును పలికి చనిరి॥ ॥ కన ॥

## 22 గంధర్వులు

మాండ్ జిల్లా—త్రితాల్

ప॥ యదువంశ ప్రభో - లోకైక విభో
సదమల నీలాంభోద నిభో

అ॥ ముఖచంద్రకళా ప్రవిమలతరళా
ఆగమమాలా ఆశ్రితలోలా ॥ య ॥

చ॥ ఖేచరులము మా నుతులన్ గొనుమా
ధీ చతురా మము కరుణన్ గనుమా ॥ య ॥

## 23 కృష్ణుని చెలికాడు

పహాడిజిల్లా—త్రితాల్

ప॥ మీగడలు వెన్నల్ మ్రింగాబెట్టగరావయా
బాలాగోపాలా - మ్రింగబెట్టాగా రావయా ॥ మీ ॥
అ॥ బలే బలే హుషారుగా
కాచుకొని యున్నామయా
ఉట్లన్నీ - నీ రాక కొరకునై
ఎదురుచూచుచున్నామయా ॥ మీ ॥



## 24 కృష్ణుడు

కన్నడ

శా॥ అమ్మా ! మన్నుదినంగ నే శిశువునో
యాకొంటినో వెఱ్ఱినో
నమ్మం జూడకు వీరిమాటలు మదిన్
నన్నీవు గొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు
కాదేనిన్ మదీయాస్యగం
ధమ్మాఘ్రాణము చేసి నా వచనముల్
తప్పైన దండింపవే॥



## 25 యశోద

భైరవి

శా॥ కలయో ! వైష్ణవమాయయో యితర
సంకల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్నదాననొ
యశోదాదేవిగానో పర
స్థలమో బాలకుడెంత యీతని
ముఖస్థంబై యజాండంబు ప్ర
జ్వలమై యుండుట కేమి హేతువొ
మహాశ్చర్యంబు చింతింపగన్ ॥

## 26 కృష్ణుడు

మాండుజిల్లా త్రితాల్

ప॥ ధాతా! చేత చోద్యమాయెనుగా చూడగా ॥ధా॥

అ॥ వాణీభోగీ - లీలావిరాగి
పరానురాగీ - సుగతీవీగి ॥ధా॥

## 27 కృష్ణుడు

సోహని త్రితాల్

ప॥ శౌర లోకహితకారీ - ధృతిమీరి

అ॥ జగములు వెరగొందన్ జనెదార ॥శౌ॥

చ॥ నినుబోరిగొని ధరం గాపాడెదరా
మహానందగతి జీవతతిరాయనగ ॥శౌ॥

## 28 యశోద

సూర్ దాసుమల్లార్ త్రితాల్

ప॥ గోపాలా ! గుణనిధి గోపబాల ॥గో॥

అ॥ బృందావనలోల గుణనిధిబాల

చ॥ ధృతిబాసి ఈ తీరుగ వగవగ వలచెన్ ॥గో॥

## 29 కృష్ణుడు

తిలంగ్ త్రితాల్

ప॥ దీనావనుడనే జగతిన్ ॥దీనా॥

అ॥ చానలార - సంతాపముడుగుడీ ॥దీనా॥

చ॥ మదాంధుడ ధూర్తుడా
మదుగును విడచినన్ బ్రోతుగా
సాధుమార్గమున చరింపుమా పో ॥దీనా॥



## 30 బలరాముడు

మియాంకీ మల్లార్ త్రితాల్

ప॥ ఏలా మదిలో భీతి జెందన్
బాలులీల జేతరినిన్ గనుచున్
చాలున్ మదివగబూనన్ ॥ఏలా॥

అ॥ సుఖమొందవంగన్ ముదమేపారన్
మేరలేని ధృతిమీరన్
దుఃఖమొందవుచో సుఖంబెడయుచున్
వగచుచునుండగ మేలా ॥ఏలా॥

## 31 కృష్ణుని చెలికాండ్రు

సారంగ్ త్రితాల్

తాండవ కృష్ణుడు కాళియాహిపై
తాండవ కృష్ణుడు కాళియాహిపై
తాండవ కృష్ణుడు కాళియాహిపై
అదుగో అదుగో అదుగో అదుగో.

## 32 అక్రూరుడు

కాఫీ

చ॥ కలియుపు తేబిధాల వెనుదేవ
సుతున్ బలిబెట్ట దైత్యులన్
బలిమిని నీవు పంపుటయు
వారలు నిన్ మరి చేరకుంటయున్
చలమున కీడు కాని నిటులన్
సన్నిధికిన్ పిలిపించు కెల్లయున్
తలపవదేమి చేత సురత్రాడు
ధరించుటగా స్వయంబుగన్ ॥

## 33 అక్రూరుడు

అఠాణ త్రితాల్

ప॥ ప్రకృతిగతి గనవు కుమతీ
సుకుమారున్, ధీరున్ బిలుపించెదో ॥ప్ర॥

అ॥ దనుజపాళి దునిమెగా యెరుగవా
జనవినుతుండని మది తలంపవా
యింతిగా బలుకగా నగునె ॥ ప్ర ॥



34 అక్రూరుడు

ధన్యాసి

శా॥ హా కేమీ దనుజాత నీ రిపుపు
జెంతన్ నిల్చి నీ యానతిన్
సౌఖ్యం బెరిగించి తెల్పితిని నీ
సాన్నిధ్యమందుంటి నీ
వైకల్యంబును భ్రాంతిమానినయడన్
భద్రంబగున్ గావరీ
లోకుల్ ధర్మము కర్మబద్ధులగుటన్
లోలాత్ములై యుంతయున్ ॥

35 కృష్ణుడు

శంకరాభరణము

సీ॥ ననుమీరు విశ్వాత్మకునిగ భావింతురీ
విశ్వము నాయందు వెలయుచుండు
ప్రకృతికల్లయు నేన భర్తను హర్తను
కర్తను భోగ్య భాగ్యములు నేన



నా దృష్టులకు దూరమై దోప బెద్దియు
రహిరహస్యమ్మందు భ్రాంతియొనాడి
అట్టిశారీరకమైన భ్రాంతికతన
ఆత్మ సమర్పణమాచరించి
గీ॥ ధన్యతన్ జెందదలచియు నన్యమైన
యైహికంబగు చాపల్యమందు దవిలి
పరమ సౌఖ్యకరమ్మగ బడయలేక
చిక్కులందగ నేల నా దిక్కు గనుడు ॥

36 అక్రూరుడు

కేదారగౌళ

క॥ జగదభ్యుదయంకరునకు
జగదారాధ్యునకు సర్వజనమాన్యునకున్
నిగమాంత విహారునకున్
ఖగవాహనునకు నమస్సు గావింతునిదే ॥

37 శ్రీ కృష్ణుడు

శా॥ క్షేమంబేగద నీకు నీజనులకున్
శ్రేయంబుగా మామకున్
క్షేమంబేగద మాధురేయులకు
వాసింగాంతురే కామినుల్
క్షామంబెందునులేక రాజ్యము దగన్
శాంతంబు నొప్పారునే
ఏమో కార్యము నీకు నిచ్చటకు
నిట్లేతెంచనో పూజ్యుడా

38 యశోద

కాఫి జిల్లా త్రితాల్

ప॥ వినోదంబా నాకు బాయగా
అ॥ వలదురా మధుర కేగెదురా చాలురా ॥ వి ॥

చ॥ విధురమధోగతి మనోవేదనా
రుధిరము గ్రోలగ విలచెక మామ
ప్రేమగలదని భ్రమసిపోయెదో
శ్యామసుందరా శ్రమగొనెదర నాయనా ॥ వి ॥

## 39 యశోద

హిం॥ అసావేరి

చం॥ వనముల జేరబోవునెడ
భద్రమెసంగగ రామమూర్తికిన్
జనయిత పేర్మితోడ మన
సారగ గూర్చిన చేటి రక్షయున్
తనయుడు వైనతేయుడు సుధా
కలశంబు గ్రహింపబోవుచో
వినతయొసంగు రక్షయు పవిత్ర
గతిన్ మిము బ్రోచుగావుతన్॥

## 40 అక్రూరుడు

భూప్ త్రితాల్

ప॥ జై మహా శూర శ్రీకరా
అ॥ దురితదమన యదునందన నిధాన ॥ జై ॥
చ॥ జయమహా శుభ సంధాన
పాంచజన్య పంచాయుధధారీ
సుగుణగణాభరణ సుందరణా
నా ప్రణామముల్ గైకొను మిదిగో
జనోద్ధరణా ॥ జై ॥

## 41 శ్రీకృష్ణ బలరాములు డైలాగు

దుర్గా త్రితాల్

ప॥ ప్రణతులివె కంస భూపతికిన్
అ॥ గణనగనిన మా మామకివె నతుల్ ॥ ప్ర ॥
చ॥ సకల జనసుతముగా
పాలన సకలంకముగా సాగింతురుగా



ప్రకృతి నిఖిలమున్ ప్రస్తుతి సేయన్
సుఖమొనగ నలిపెదరు ముదమొదవ

## 42 శ్రీకృష్ణుడు

కేదారగౌళ

చం॥ మేనల్లుళ్లని మమ్ము బిల్చుటకు
నేమీ మీకు సిగ్గయ్యెనే
నానారూప గతి ప్రవీణులు
బలోన్మాద ప్రభావంతులై
మేనుల్ పెంచిన దైత్యులన్ దునిమి
పేర్మింగంటి మీ ధాత్రి సుం
తయునన్ మమ్ముల నాదరింపజన వా
హ్వానించియున్ న్యాయమా॥

## 43 కంస బలరామ కృష్ణులు డైలాగు

మోహన

కంసః—
సీ॥ పరువొకింతయు లేక పాలవెన్న మీగడల్
దొంగిలించి తినుట దొరతనంబొ

కృష్ణః—
పాలవెన్న మీగడల్ భక్షించు నా లీల
లరయుబాలునె నీదు దొరతనంబు

బలరామః—
బాలతుల మునుల గోవులను హింసించుట
పరువు గూరుచు దొడ్డ దొరతనంబు

కంసః—
బలహీను రజకుని బరిమార్చి వస్త్రముల్
గొంట లాచరికము బంటుతనము

బలరామః—
గీ॥ తలపొగరు వాడు నీదు చాకలి యగుటను
మందగంటిమి నీకు మా రాక తెలుప

కృష్ణః—
బలయుతుల నీవు నను చంప బంపినట్టి
అసురతతి గతి దెలసి మాటాడవలెను॥

## 44 కంద

### సురట్ త్రితాల్

ప॥ [illegible] [illegible] కంద్రకొవ్వు
దీర్చుచుండగ [illegible] ॥ శా ॥

అ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ శా ॥

## 45 ప్రార్థన

### దేశ్ త్రితాల్

ప॥ శ్రీవర గిరిధర శౌరీ - జయ జయ ॥ శ్రీ ॥

అ॥ పావనరూప - సుగుణాభరణా సురనుతచరణా ॥ శ్రీ ॥

చ॥ సుజనావనవినోద - విజితాసుర ప్రమోద
భుజగాసన [illegible] - మునిజన [illegible] జయ జయ ॥ శ్రీ ॥

---

Ananda Press, Madras.

వచ్చుచున్నది ! వేచియుండుడు !!

వేల్ పిక్చర్సు స్టూడియోలో
తయారుచేయబడిన
మనోరమ ఫిలిమ్సువారి మహత్తరమగు
సాంఘికచిత్రము

# SATI LEELAVATI

**(IN TAMIL)**

ఈ చిత్రమున మానవుని జీవితమునకెక్కువ అనేకవిషయములు పొందుపరుపబడినవి.

మద్యపానమువలన గల్గు చెడుగులు, జూదమువలన గలుగు అగచాట్లు, మనోహరముగ చూపబడుటయే గాక, పతివ్రతా మాహాత్మ్యమును, కష్టములను గలుగు క్షేమములుగూడ చేర్చబడినవి.

యం. కె. రాధ యం. ఆర్. జ్ఞానాంబాళ్
మొదలగు సుప్రసిద్ధ నటీనటులు ఇందు పాల్గొనిరి.

అద్భుతమగు సెట్టింగులు ! అబ్బురమొనరించు దృశ్యములు !!
ముద్దులొలుకు పాటలు ! మురియునట్టి హాస్యములు !!

ఈ చిత్రమును డైరక్టు చేసినది:
ఎల్లిస్. ఆర్. డంకన్ (హాలివుడ్)

*For booking apply to:—*

**MANORAMA FILMS,**
**COIMBATORE.**

Telegrams: "MANORAMA," Telephone 114.

# టి. సి. యస్. గోల్డెక్స్ మెటల్ జ్యూయలరి మార్టువారి

## వి వి ధ ర క ము ల

ఆభరణములు, లోకప్రశస్తమైనవి.

వివిధ రకములలో సౌందర్య పోషణ ప్రయత్నమే మా ఆశయము.

ఉంగరము 1-కి
రూ. 2-0-0
గాజులు పెద్దసైజు
జత 1-కి 3-0-0
గాజులు మీడియం
సైజు జత 1-కి 2-8-0
గాజులు బేబిసైజు
జత 1-కి 2-0-0
చైను పెద్దసైజు
పేట 1-కి 7-0-0
చైను బేబిసైజు
పేట 1-కి 5-0-0
వంకీ వడ్డాణము పెద్ద
సైజు 1-కి 20-0-0
వంకీ బేబిసైజు
1-కి రూ. 15-0-0
కుండీలు 1-కి 0-5-0
పట్టు చేతిగుండీలు
సెట్టు 1-కి 2-0-0
గజ్జలుకట్టిన వంకీ 1-కి
రూ. 15-0-0
సాదావంకీ గజ్జలు
లేంది 1-కి 7-8-0




వి. పి. ఖర్చులు ప్రత్యేకము. ప్రత్యేకము స్త్రీలకొరకు స్థాపింపబడినది.

మాచే తయారుచేయబడెడు మెటల్ బంగారు ఆభరణములు మా సోదరీమణులకు సంతృప్తి కలుగజేయునని నిశ్చయముగా చెప్పగలము. ఒకసారి మీ దృష్టిని మా నగలపై ప్రసరింపజేసినచో మీ సౌందర్యాభిలాషలమగు మా ప్రయత్నము మీకు తెలియగలదు.

క్యాటలాగు ఉచితము, నేడే వ్రాయుడు.

## టి. సి. నాగలింగప్ప అండు కంపెని.,

281, వాల్ టాక్సు రోడ్డు, పోస్టుబాక్సు నెం. 516, పార్కుటవున్ పోస్టు, మదరాసు.

ఏజెంట్లు:—పటేల్ స్టోర్సు, మున్సిపల్ హైస్కూల్ రోడ్డు, బెజవాడ.







MODERN PRINTERS. ... BAZAAR, MADRAS.